RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 13 శనివారం సంపుటి : 28 సంచిక : 168



2లో

## మార్కాపురం వాసికి ఏకపాత్రాభినయంలో జాతీయస్థాయిలో మూడో స్థానం

# కూటమి ప్రభుత్వంలోనే మోడల్ డిగ్రీ కళాశాల పూర్తి

### - మోడల్ డిగ్రీ కళాశాలను పరిశీలించిన టీడీపీ ఇంచార్జ్ గూడూరి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాలను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. అసంపూర్తిగా ఉన్న డిగ్రీ కళాశాలను నేరుగా వెళ్లి పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్, అధికారులకు అడిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అసంపూర్తిగా ఉన్న డిగ్రీ కళాశాల పూర్తి చేయడానికి కావలసిన నిధుల గురించి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు అడిగి తెలుసుకున్నారు.గత 5 సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో మోడల్ డిగ్రీ కళాశాల కనీస వసతులు కల్పించలేక పోయారని, ఒక్క ఇటుక కూడా వేయకుండా 5 సంవత్సరాలు కాలయాపన చేశారని ఎద్దేవా చేశారు.ఈ సందర్భంగా మోడల్ డిగ్రీ కళాశాలకు కావలసిన బాలుర, బాలికల వసతి గృహాలు, మౌళిక వసతులను గురించి ఇప్పటికే సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకెళ్లానని, త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.అత్యవసరంగా కావలసిన మౌళిక వసతులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.త్వరలో అసంపూర్తి భవనాలు పూర్తి చేసి వసతి గృహాలను అందుబాటులో తీసుకువస్తామని, నియోజకవర్గంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాయితీపై నిత్యావసరాల అమ్మకం ప్రారంభించిన సబ్ కలెక్టర్



అగ్ని న్యూస్,మార్కాపురం: నిత్యవసర ధరల నియంత్రణలో భాగంగా ప్రభుత్వం రాయితీపై బియ్యం, కందిపప్పు అందించే కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ రాహుల్ మీనా శుక్రవారం ప్రారంభించారు. ప్రస్తుతం నిత్యావసరాలైన కందిపప్పు,బియ్యం వంటివి అధిక ధరలకు విక్రయిస్తున్న నేపథ్యంలో సామాన్యులకు అందుబాటులో ఉండేలా తీసుకుంటున్న చర్యలలో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న బియ్యం దుకాణాలలో బియ్యం, కందిపప్పు ను రాయితీపై అందించే కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ ప్రారంభించి అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందుల ను పరామర్శించిన మెడికల్ కాలేజీ ప్రతినిధులు


2లో

## గిద్దలూరు నగర పంచాయతీ అభివృద్ధికి సహకరించండి



### - మంత్రి నారాయణను కోరిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

అగ్ని న్యూస్, గిద్దలూరు: రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగులేటి నారాయణ ను మినిస్టర్స్ క్యాంపు కార్యాలయంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిద్దలూరు నగర పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని, పశ్చిమ ప్రకాశంలో అత్యంత వెనుకబడిన గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని పలు అంశాల పై చర్చించిన అనంతరం వినతి పత్రం అందచేశారు.

## మార్కాపురం వాసికి ఏకపాత్రాభినయంలో జాతీయస్థాయిలో మూడో స్థానం

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,మార్కాపురం: రంగ భూమి కళాకారుల సంఘం ఒంగోలు వారు నిర్వహించిన జాతీయ స్థాయి ఏకపాత్రాభినయ పోటీలలో మార్కాపురం వాసికి మూడవ బహుమతి లభించింది. కాలంగి శ్రీనివాసులు, పౌరాణిక విభాగము పాత్ర కు రంగ భూమి కళాకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు బేతంశెట్టి హరిబాబు, అంగలకుర్తి ప్రసాదు, ప్రముఖ రంగస్థల న్యాయ నిర్ణేత డా డి.రజాక్ ప్రశంసా పత్రం, జ్ఞాపిక, 1500 రూపాయలు నగదు అందజేశారు. ఈ సందర్భంగా కోడి రామమూర్తి క్రీడా సంఘం అధ్యక్షులు పిన్నిక నాగేశ్వరరావు, రాష్ట్ర శాప్ కోచ్ ఎస్ అసోసియేషన్ కార్యదర్శి ప్రకాశం జిల్లా బాక్సింగ్ కోచ్ వేణు, తర్లుపాడు మండల అభివృద్ధి అధికారీ, ఈ వో పి ఆర్డి ఎం చంద్రశేఖర రావు ఎం బాలకృష్ణ లు అభినందించారు.

## ఎమ్మెల్యే కందుల ను పరామర్శించిన మెడికల్ కాలేజీ ప్రతినిధులు

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్, మార్కాపురం: ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయుంచుకొన్న మార్కాపురం శాసనసభ్యులు కందులనారాయణ రెడ్డిని జవహర్‌నగర్‌లోని ఆయన స్వగృహంలో మార్కాపురం మెడికల్ కాలేజీ స్టాఫ్, ఆసుపత్రి వైద్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మెడికల్ కాలేజి ప్రగతి గురించి వాకబు చేసారు.

## ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు



అగ్ని న్యూస్, కొమరోలు: కొమరోలు పట్టణంలోని పాత ఆంధ్ర బ్యాంకు ఎదురుగా విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేప చెట్టుకు మెయిన్ సర్వీస్ వైర్లు అనుసంధానంగా ఉండటంతో చిన్న పాటి గాలి వీచిన,ఆ వైర్లు వేప చెట్టుకొమ్మలకు తగలటంతో మంటలు వ్యాపిస్తున్నాయి. ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. రెండు రోజుల క్రితం ఓ పిల్ల కోతి ఆ చెట్టుకొమ్మల మీద నుండి వెళ్తూ ఆ విద్యుత్ వైర్లకు తగలడంతో మృతి చెందింది సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోని ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం







## భారతదేశం మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలి

**- సీడీపీఓ సుధా మారుతి**

అగ్ని న్యూస్,పొదిలి: భారతదేశం మహిళా సాధికారత దిశగా అడుగులు వేయాలని సిడిపిఓ సుధా మారుతి తెలిపారు. నగర పంచాయితీ లోని మాదాల వారిపాలెం, రామాయణ కండ్రిక లో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో బి ఎన్ ఎస్ 100 రోజులలో నాలుగో వారం ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, మహిళా సాధికారత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి మూడు చట్టాల గురించి అవగాహన కల్పించారు.అలాగే గర్భిణీ స్త్రీలకు బాలింతలకు 0 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో అమలు జరుగుతున్న కార్యక్రమాలు గురించి వివరించారు. పౌష్టికాహార పంపిణీ గురించి హెల్త్ డిపార్ట్మెంట్ వారి నుంచి ఇమేజెస్ కార్యక్రమాలు ఏ విధంగా జరుగుతున్నాయి ఏ విధంగా ఉపయోగించుకోవాలి ఈ పథకాలు అన్నిటికీ కూడా చేరువగా ఉండాలని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ తన యొక్క ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఈఓ సుభాషిని యం ఎల్ హెచ్ పీ అవినాష్ బాబు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శి, ఆశా వర్కర్లు, హక్కుదారులు,గ్రామ ప్రజలందరూ పాల్గొన వచ్చని తెలిపారు ఈ కార్యక్రమం సెప్టెంబర్ 30 వరకు కూడా షెడ్యూల్ ప్రకారం ప్రతి ఒక్క అంగన్వాడీ కేంద్రంలో ప్రతిరోజ నిర్వహించ బడుతుందని తెలిపారు.

## యంపిపి పాఠశాలను సందర్శించిన యం పి డి ఓ





అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం యం పి డి ఓ తోట చందన తిప్పాయపాలెంలోని మండల పరిషత్ పాఠశాలను శుక్రవారం సందర్శించారు.పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో సంభాషించి పాఠశాల యొక్క పరిస్థితులు తెలుసుకున్నారు. విద్యార్థుల ఇంగ్లీష్ రైటింగ్ స్కిల్స్ పరీక్షించారు.అనంతరం యంపిడి ఓ చందన గ్లోబల్ వార్మింగ్ వాతావరణ మార్పు యొక్క ప్రాధాన్యాంశాన్ని బోధించారు.



## అచ్చెన్నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన ముత్తుముల

అగ్ని న్యూస్, అమరావతి: ఏపీ సచివాలయంలోని మినిస్టర్స్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమలు, మార్కెటింగ్, సహకార మరియు మత్స్యశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కింజరాపు అచ్చెన్నాయుడును గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులపై చర్చించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


## ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఎంపీడీవో తోట చందన



అగ్ని న్యూస్,మార్కాపురం: ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో తోట చందన తెలిపారు. శుక్రవారం మండలంలో డెంగ్యూ, దోమల వల్ల వ్యాపించే కేసులను నివారించుటకు శుక్రవారం మార్కాపురం మండలంలో డ్రై డే ను పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమల నుండి కాపాడుకునేందుకు దోమ తెరలు వాడాలని, అలాగే ప్రతి శుక్రవారం విధిగా డ్రైడేను పాటించాలని తెలిపారు.

## స్కూల్ కిట్లను పంపిణీ చేసిన ఎంపీపీ అమూల్య



అగ్ని న్యూస్,కొమరోలు: మండలం బోడ్డువానిపల్లి గ్రామంలోని ఎంపీ యూపీ పాఠశాలలో శుక్రవారం ఎంపీపీ కామూరి అమూల్య విద్యార్థులకు స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అమూల్య మాట్లాడుతూ...ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగ పరుచుకుని బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. తల్లితండ్రులు గురువులు మీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి,సూరవారి పల్లి సర్పంచ్ కాశమ్మ, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి,మండల విద్యాశాఖ అధికారులు వెంకటరత్నం,వెంకటేశ్వర్లు మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ ఒకరికి తీవ్ర గాయాలు



అగ్ని న్యూస్, మార్కాపురం:ఎదురెదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిళ్ళు ఢి కొన్న ఘటనలో ఒకరి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం మార్కెట్ యార్డ్ పోలీస్ అవుట్ పోస్ట్ టి. జంక్షన్ వద్ద ఈ ఘటన జరిగింది.ఈ ఘటనలో రెండు వాహనాలపై ప్రయాణిస్తున్న బద్వీడు చెర్లోపల్లి గ్రామానికి చెందిన చిట్యాల తిరుపతి కి తలకు బలమైన గాయం కావడంతో హుటాహుటిన మార్కాపురం వైద్యశాలకు తరలించారు.మరో ఇద్దరికి స్వల్ప గాయాలు అయ్యాయి.ఒకరు వేములకోట గ్రామానికి చెందిన వారు కాగా, మరొకరు బద్వీడు గ్రామానికి చెందినవారు.

## హెూంగార్డు రఘు దాతృత్వం అభినందనీయం




అగ్ని న్యూస్,మార్కాపురం:స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ మానసిక వికలాంగుల, మూగ చెవిటి పిల్లల ప్రత్యేక పాఠశాల నందు పెద్దారవీడు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెూంగార్డు వెన్న రఘురాం రెడ్డి పాఠశాలను సందర్శించి వారి బాగోగులు అడిగి తెలుసుకుని వారికి చేయూతగా నిలిచారు. ఉదయం అల్పాహారం అందించి, 25 కేజీల బియ్యం తో పాటు పండ్లు పంపిణీ చేశారు.ఇంకా ఏవైనా అవసరములు ఉంటే తెలియజేయాలని తాను సహాయం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెన్న రఘురామిరెడ్డి, స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ప్రిన్సిపల్ షేక్ భాను, ఉపాధ్యాయ సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

## వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన టీడీపీ ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పట్టణంలోని ప్రభుత్వ ఎస్టీ బాలికల వసతి గృహాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. వసతి గృహంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.వసతులపై ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. గత 5 సంవత్సరాల వైసీపీ ప్రభుత్వంలో ఎస్టీ బాలికల వసతి గృహంలో కనీస వసతులు కల్పించ లేకపోయారని తెలిపారు. వసతి గృహంలో తిరిగి సమస్యలను నేరుగా చూసారు.ఈ సందర్బంగా వసతి గృహానికి కావలసిన అదనపు భవనాలు, మౌళిక వసతులను గురించి ఇప్పటికే సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి దృష్టికి తీసుకెళ్లానని, త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.అత్యవసరంగా కావలసిన నీరు, లైట్లు, సానిటేషన్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.త్వరలో అదనపు భవనాలు, ఫ్యాన్స్, లైట్స్, మోటారు, నీటి వసతి కల్పిస్తామని తెలిపారు. విద్యార్థినులకు చదువు, వసతి పట్ల ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పరిశ్రమలు నిబంధనలు నిర్దేశిత భద్రతా ప్రమాణాలు ఉండేలా చూడాలి

**- జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా**



అగ్ని న్యూస్, ఒంగోలు: పరిశ్రమల నిర్వహణ నిర్దేశిత భద్రతా ప్రమాణాల మేరకు ఉండేలా చూడాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి ఉల్లంఘనలు సహించబోనని ఆమె చెప్పారు. శుక్రవారం ప్రకాశం భవనంలోని తన ఛాంబరులో జిల్లా పరిశ్రమలకేంద్రం (డి.ఐ.సి.), కాలుష్య నియంత్రణ మండలి (పి.సి.బి.), ఏ.పి.ఐ.ఐ.సి., అగ్నిమాపక, ఫ్యాక్టరీలు, కార్మిక శాఖ అధికారులతో ఆమె ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

## కౌలు రైతులందరూ తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రాలు పొందాలి

**- వ్యవసాయ అధికారి హరి జవహర్లాల్ నాయక్**




అగ్ని న్యూస్, దోర్నాల:పెద్ద దోర్నాల మండల పరిధిలోని చిన్న గుడిపాడు,పెద్ద దోర్నాల నందు శుక్రవారం కౌలు రైతుల హక్కు పత్రాల మంజూరు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి హరి జవహర్లాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా కౌలు రైతులు తాము సాగు చేసే భూములపైన కౌలుసాగు హక్కుదారుల పత్రాలను పొందాలని ఆ విధంగా పొందడం వలన భవిష్యత్తులో వారు సాగు చేసే పంటలను ఈ పంట నమోదు, ప్రభుత్వం నుండి వచ్చు రాయితీలు పంటల బీమా సౌకర్యములు తమ పేరు పైనే నమోదు చేసుకోవడం వీలు పడుతుందని కనక ప్రతి ఒక్క రైతులు తమ యొక్క సాగు భూములపై కౌలు రైతు పంటల సాగు హక్కు పత్రాన్ని తప్పనిసరిగా పొందాలని ఆయన రైతులకు సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు ఎస్తేరు రాణి, రవికుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఉద్యాన శాఖ సహాయకులు రైతులు పాల్గొన్నారు.




V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)